# శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం
# పశు వైద్య కళాశాల :: గరివిడి – 535 101

## వేలం నోటిసు

లేఖ నెం: A3/002/Auction/2021, తేది : 23.01.2021

శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం, పశు వైద్య కళాశాల , గరివిడి వారి ఆధీనంలో ఉన్న ఈ క్రింది తెలిపిన చెట్లను, Divisional Forest Officer, Viziangaram వారి అనుమతితో Registrar, SVVU, Tirupati వారి ఉత్తర్వుల ప్రకారము ది 02.02.2021 ఉదయం 11.00 గం//లకు వేలం వేయుటకు కమిటి వారు నిర్ణయించినారు.

**టేకు –06 ; వేప – 08 ; తొగర –01 ; రెయిన్ చెట్లు-09 –;మొత్తం చెట్లు –24**

**వేలం నిబంధనలు:**

1. **వేలం పాటలో పాల్గొన దలచినవారు వారి ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డు నకలును క్రింది అధికారికి సమర్పించిన తరువాత మాత్రమే రిజిస్టర్ చేసుకొనుటకు మరియూ వేలంపాటలో పాల్గొనుటకు అనుమతించ బడును.**
2. **వేలం పాటలో పాల్గొన దలచినవారు తమ పేర్లను ది 02.02.2021** ఉదయం 10.00 గంటల లోపు మాత్రమే రిజిస్టర్ చేసుకొనుటకు అనుమతించ బడును.
3. **వేలం పాటలో పాల్గొన దలచినవారు ధరావత్తు రు. 10,000/- (అక్షరములా పది వేల రూపాయలు మాత్రమే) చెల్లించి, వారికి సంబందిచిన ధృవీకరణ పత్రములను సమర్పించ వలెను.**
4. **వేలంలో నెగ్గిన వారు పాట మొత్తంలో ¼ వంతు సొమ్మును వెంటనే చెల్లించి మిగతా సొమ్ము రెండు రోజులలో చెల్లించి పై చెట్లను నరుకుకొని వెళ్ళ వచ్చును.**
5. **వేలంలో నెగ్గిన వారు పాట మొత్తంలో ¼ వంతు సొమ్మును అదే రోజు చెల్లించని యెడల ఆ వేలంను రద్దు పరచి మళ్లి వేలం నిర్వహించ బడును మరియూ ధరావత్తు మొత్తం కోల్పోవుదురు.**
6. **వేలం సొమ్ము మొత్తం చెల్లించిన వారు తమ సొంత ఖర్చులతో, చెట్లను వేర్లతో సహా నరుర్కొని వారం రోజుల లోపల తీసుకొని పోవలెను.**
7. **వేలంలో నెగ్గిన పాట దారులు కాని వారి అనుచరులు కాని కళాశాల ఆవరణలో గల ఆస్తి పాస్తులకు తెలిసిగాని తెలియకగాని ఎటువంటి నష్టము కలుగాచేయరాదు. అట్లు కలిగిన యెడల ఆ నష్టం మొత్తం ను పాటదారుని నుండి వసూలు చేయబడును.**
8. **వేలంలోని నిబంధనలను మార్పులు ,చేర్పులు చేయుటకు వేలం కమిటి వారికి సర్వ హక్కులు కలవు.**
9. **వేలంలో పాల్గొన దలచినవారు వేలం వేయు చెట్లను కళాశాల పని దినములలో వచ్చి చూచుకొనవచ్చును.**
10. **వేలం నిర్వహించుటకు రద్దు పరచుటకు కమిటి వారికి సర్వ హక్కులు కలవు.**

**అసోసియేటు డీను**
పశు వైద్య కళాశాల :: గరివిడి

(త్రిప్పుము)



<u>ప్రచార నిమిత్తం</u>

1. మండల రెవెన్యూ కార్యాలయము, గరివిడి.
2. మండల పరిషత్తు కార్యాలయము, గరివిడి.
3. భరతీయ స్టేట్ బ్యాంకు , గరివిడి.
4. ఆంధ్ర బ్యాంకు , చీపురుపల్లి
5. లైఫ్ ఇన్సూరెస్ కార్యాలయము, గరివిడి.
6. పంచాయితీ కార్యాలయము, గరివిడి/చీపురుపల్లి/కోడూరు
7. రైతు బజారు, గరివిడి/చీపురుపల్లి
8. రూరల్ ఎలేక్ట్రిసిటి కార్యాలయం, గరివిడి
9. సబ్ రిజిస్టర్ కార్యాలయము, చీపురుపల్లి
10. టింబరు డిపో, గరివిడి/చీపురుపల్లి/ గుర్ల/రాజాం/నెల్లిమర్ల/విజయనగరం

ASSOCIATE DEAN
COLLEGE OF VETERINARY SCIENCE
GARIVIDI-535101, VZM Dist., A.P.